నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

ఆదివారం 29 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 29, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12




శనివారం నారాయణఖేడ్‌లో పాదయాత్ర చేస్తున్న కర్ణాటక రైతులు

2

# కాంగ్రెస్‌ను నమ్మితే కర్ణాటక కష్టాలే..

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు మోసపోవద్దు
- కర్ణాటకలో కాంగ్రెస్ హామీలు అమలు కావట్లేదు
- కర్ణాటకలో దీనస్థితిలో రైతులు
- కరెంటు పరిస్థితి మరింత దారుణం
- ప్రజల కోసం పనిచేసే పార్టీని ఎన్నుకోండి
- తెలంగాణ ప్రజలను అప్రమత్తం చేసేందుకే జనజాగృతి యాత్ర
- నారాయణఖేడ్‌లో కర్ణాటక రైతుల పాదయాత్ర
- రైతుల ర్యాలీని అడ్డుకునేందుకు కాంగ్రెస్ యత్నం
- ప్లకార్డులు, ఫ్లెక్సీలు చించి కార్యకర్తలపై దౌర్జన్యం

**ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను** నమ్మి మోసపోవద్దని, ఇటీవల కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, మేం పడుతున్న బాధలు మీరు పడొద్దని కర్ణాటక రైతులు తెలంగాణ ప్రజలతో మొరపెట్టుకున్నారు. శనివారం కర్ణాటకకు చెందిన రెండు వందల మంది రైతులు, మహిళలు జన జాగృతి యాత్ర పేరిట నారాయణఖేడ్‌లో భారీర్యాలీ నిర్వహించారు. మంగల్ పేట్‌లోని భవానీ మందిర్ నుంచి రాజీవ్‌చౌక్ మీదుగా బసవేశ్వర చౌక్ వరకు ప్లకార్డులు, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ పాదయాత్ర చేపట్టారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాటలు నమ్మి ఆ పార్టీని గెలిపిస్తే మాకుపట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించారు. తెలంగాణలో ప్రజలు కోసం పనిచేసే పార్టీని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. కర్ణాటక రైతులు చేపట్టిన జనజాగృతి యాత్రపై నారాయణఖేడ్ కాంగ్రెస్ కార్యకర్తలు అక్కసు వెళ్లగక్కారు. ఒక్కసారిగా రైతుల ర్యాలీపైకి దూసుకొచ్చారు. రైతుల చేతిలోని ప్లకార్డులు, ఫ్లెక్సీలను లాక్కుని చించివేసి దాడికి యత్నించారు. పోలీసుల సహకారంతో తీవ్ర ఉద్రిక్తతల మధ్య రైతుల ర్యాలీ కొనసాగింది.

*- నారాయణఖేడ్, అక్టోబర్ 28*

# కాంగ్రెస్.. కకావికలం

{ నయవంచన కాంగ్రెస్... తడిగుడ్డతో గొంతు కోశారు.. }

## చిచ్చురేపిన టికెట్ల కేటాయింపు

- కాంగ్రెస్ పార్టీ తీరుపై మండిపడ్డ నేతలు
- డబ్బు సంచులు ఇచ్చినోళ్లకే పార్టీ టికెట్లు ఇచ్చారని ఆవేదన
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అసంతృప్తి సెగలు
- రగిలిపోతున్న నాయకులు, కార్యకర్తలు
- టికెట్లు అమ్ముకున్నావని రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు
- టికెట్ రాని నేతలంతా అనుచరులతో సమావేశాలు
- పొన్నం ప్రభాకర్‌కు సహకరించేది లేదని సూటిగా చెప్పిన ప్రవీణ్‌రెడ్డి
- నర్సాపూర్‌లో అసంతృప్తి నేతల సమావేశం
- రెబల్‌గా బరిలోకి దిగేలా కార్యాచరణ
- పార్టీ అభ్యర్థులను ఓడించడమే లక్ష్యమని వెల్లడి
- నారాయణఖేడ్, పటాన్‌చెరు సీట్లు పెండింగ్

**ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో** అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. టికెట్ల కేటాయింపుపై నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అధిష్టానంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బులకు ఆశపడి టికెట్లు అమ్ముకున్నావని ఏకంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 11 స్థానాలకు నారాయణఖేడ్, పటాన్‌చెరు నియోజకవర్గాలు మినహా అన్నిచోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. పార్టీ ప్రకటించిన జాబితాలపై కాంగ్రెస్‌లో అసమ్మతి నేతలు భగ్గుమన్నారు. డబ్బులు ఉన్న వారికే పార్టీ టికెట్లు ఇచ్చారని నాయకులు బహిరంగంగా ఆరోపించారు. కష్టపడి పనిచేస్తే పార్టీలో సరైన గుర్తింపు లేదని, నమ్మించి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ తమ అనుచరులతో అంతర్గత సమావేశాలు ఏర్పాటు చేసుకొని కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. కొన్నిచోట్ల మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ అభ్యర్థులకు సహకరించేది లేదని తేల్చి చెప్పారు. మరి కొన్ని చోట్ల రెబల్‌గా లేదా స్వతంత్రులుగా బరిలో నిలిచేందుకు ఆలోచన చేస్తున్నారు. మరి కొంత మంది నేతలు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామాలు చేశారు.

*- సిద్దిపేట, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

సెంటర్ స్ప్రెడ్‌లో..



2

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

- ఓటర్ల దీవెనలతో మళ్లీ గెలుస్తాం
- పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్‌కు కంచుకోట
- సీఎం కేసీఆర్ నిరుపేదల పక్షపాతి
- ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించాం
- కులగణన చేపట్టని బీజేపీ బీసీని సీఎం చేస్తామనడం హాస్యాస్పదం
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరులో బీఆర్ఎస్ శ్రేణులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

8

# ఓటుహక్కు వినియోగించుకోవాలి

## వందశాతం పోలింగ్ నమోదు కావాలి

- సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి శరత్
- 'నేను కచ్చితంగా ఓటు వేస్తాను' పోస్టర్‌ను ఆవిష్కరణ
- కొత్త బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ
- ఈనెల 30 వరకు ఓటు నమోదుకు అవకాశం





సంగారెడ్డిలో నేను ఓటు వేస్తాను పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంగారెడ్డి ఎన్నికల అధికారి శరత్, అధికారులు

# కాంగ్రెస్‌కు అధికారం కల్ల

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఇచ్చేదిలేదు.. అధికారంలోకి వచ్చేదిలేదు...
- సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నం
- స్థానికుడిని.. ఓట్లు వేసి ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు
- మొగుడంపల్లి మండలంలోని జోరుగా ఎన్నికల ప్రచారం

8



మొగుడంపల్లి మండలంలోని గౌసాబాద్ తండాలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు